నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి: 5   సంచిక: 103   బుధవారం, 16 సెప్టెంబర్ 2026   పేజీలు -4   వెల : 3/-




## యూపీఐ చార్జీలు.. యూఎస్ ఒత్తిడికి కేంద్రం లొంగిందన్న రాహుల్ గాంధీ



ఢిల్లీ, **వాస్తవ తెలంగాణ**::అమెరికా ప్రభుత్వ ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తాజాగా ఆరోపించారు. యూపీఐ చార్జీలు విధించే దిశగా చడీచప్పుడూ లేకుండా మార్గం సిద్ధం చేసిందని మండిపడ్డారు. రూ. 2 వేల లోపు యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు చార్జీలు విధించవద్దంటూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయడంతో రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా నోటిఫికేషన్ పలు సందేహాలను లేవనెత్తుతోందని రాహుల్ గాంధీ అన్నారు. ఇది చివరకు అధిక మొత్తాల యూపీఐ లావాదేవీలపై చార్జీల వడ్డనకు దారి తీయవచ్చని అన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను సంతోషపెట్టేందుకు అమెరికా సంస్థలకు కేంద్రం ఈ చర్యతో స్వాగతం పలుకుతోందా? అని ప్రశ్నించారు. ‘ మర్చెంట్ యూపీఐ చెల్లింపులపై ఎమ్‌డీఆర్‌ను ఇకపై విధించే అవకాశం ఉంది. మొత్తం యూపీఐ లావాదేవీల్లో సంఖ్యా పరంగా వీటి వాటా 5 శాతమే అయినప్పటికీ విలువ పరంగా మాత్రం 65 శాతం. వినియోగదారులపై చార్జీలు వద్దని ప్రభుత్వం చెబుతోంది. మరి ఈ లావాదేవీలపై షాపుల వారు చెల్లించే డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి?’ అని అన్నారు. యూపీఐ లావాదేవీలపై ఎమ్‌డీఆర్ చార్జీలు విధించకపోవడాన్ని అమెరికన్ కంపెనీలు ఎప్పటి నుంచే వ్యతిరేకిస్తున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ ఒత్తిడికి తలొగ్గి ఎమ్‌డీఆర్ చార్జీలు విధించేందుకు కేంద్రం కొత్త మార్గం సిద్ధం చేసిందని ఆరోపించారు. ‘యూఎస్ డీల్ వలెనే ప్రధాని మోదీ మరోసారి రాజీ పడ్డారు. అమెరికా ఒత్తిడికి లొంగారు’ అని అన్నారు. తాము గతంలో హెచ్చరించినట్టుగానే జరిగిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. పేమెంట్స్ అండ్ సెటిల్‌మెంట్స్ సిస్టమ్స్ యాక్ట్ – 2007కు చేసిన సవరణలను పేర్కొన్నారు. రూ. 2 వేల పైచిలుకు విలువలగల యూపీఐ లావాదేవీలపై చార్జీలు విధించకుండా స్పష్టమైన రక్షణ ఏదీ కల్పించలేదని చెప్పారు. ఇది చార్జీల విధింపునకు వేదికను సిద్ధం చేయడమేనని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఈ రూ. 2 వేల పరిమితికి కూడా మార్పులు రావొచ్చని హెచ్చరించారు.

**ఎమ్‌డీఆర్ అంటే..**

క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీల ప్రాసెసింగ్ కోసం షాపుల వారు చెల్లించే ఫీజును మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎమ్‌డీఆర్) అని అంటారు. ఎలక్ట్రానిక్ చెల్లింపులకు సంబంధించిన ఉపకరణాలు, నెట్‌వర్క్ మెయింటెనెన్స్, భద్రత కల్పించినందుకు ఈ ఫీజులు విధిస్తారు. వాణిజ్య సంస్థలు చెల్లించే ఈ చార్జీలను బ్యాంకులు, పేమెంట్ నెట్‌వర్క్‌లు (వీసా, మాస్టర్ కార్డు) తీసుకుంటాయి. ప్రస్తుతం భారత్‌లో క్రెడిట్, డెబిట్ కార్డుల చెల్లింపులపై ఎమ్‌డీఆర్ చార్జీలను విధిస్తున్నారు. ఇవి ఆయా వాణిజ్య సంస్థలే చెల్లిస్తున్నాయి. రూపే డెబిట్ కార్డు ఎమ్‌డీఆర్ చార్జీలకు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తోంది. అయితే, యూపీఐ సేవలపై మాత్రం ప్రస్తుతం ఎలాంటి చార్జీలు లేవు.

## జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్



ఢిల్లీ, **వాస్తవ తెలంగాణ**:దేశం మనకేం చేసిందో కాకుండా దేశానికి మనం ఏం చేయగలమో ఆలోచించాలని అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ యువతకు పిలుపునిచ్చారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమేనని అయితే మీరు మిమ్మల్ని జెన్ జెడ్ అని పిలుచుకున్నా, జెన్ ఆల్ఫా అని పిలుచుకున్నా, మీరందరూ చెప్పేది వినడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది?మీ పాత్ర ఏమిటి? మీ ద్వారా దేశానికి ఏమి సాధించవచ్చు అనే విషయాలపై మీరు తప్పక ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జెన్ జెడ్ , జెన్ ఆల్ఫా తరాలకు చెందిన యువత నాయకత్వ బాధ్యతలను స్వీకరిస్తూ దేశ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**యువతదే బాధ్యత:**

పట్టభద్రులవుతున్న విద్యార్థులు వారి వారి రంగాలలో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని నిర్మలా సీతారామన్ కోరారు. మీరు నాయకత్వం వహించాలి, దేశానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దేశం సురక్షితంగా, బలంగా ఉన్నప్పుడే మనం నివసించడానికి ఒక ఇల్లు ఉంటుంది.

## మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్: కవిత



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ** ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు. మీ పోరాటానికి టీఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సదస్సులో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని ఎద్దేవా చేశారు. తమ సమస్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరిస్తున్నరంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమం సమయంలో ఉపాధ్యాయులంతా కూడా ఉద్యోగం కన్నా ఉద్యమమే ముఖ్యమని పోరాటం చేశారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైన ప్రజలకు మెరుగైన పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు కావటం లేదని తెలిపారు. ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుండటం కారణంగానే పరిపాలన సజావుగా సాగటం లేదని టీఆర్ఎస్ చీఫ్ వివరించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను అభివృద్ధిలో డెవలపర్స్‌గా చూస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.



## నెట్-జీరో నగరంగా.. ఫ్యూచర్ సిటీ

### 30వేల ఎకరాల్లో అభివృద్ధికి ప్లాన్

- మూసీ పునరుజ్జీవంలో సహకరించండి
- చారిత్రక కట్టడాల పరిరక్షణకు సహకారం అందించాలి
- ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్‌కు సీఎం రేవంత్ వినతి
- తాజ్ ఫలక్ నుమా ప్యాలేస్‌లో బేటీ
- ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో వారసత్వ భవనాల పునరుద్ధరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఆహ్వానం

మూసీ పరివాహక ప్రాంతంలోని చారిత్రక కట్టడాల పరిరక్షణకు కూడా ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఇందులో భాగంగా సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు చెప్పారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో నిజాం నవాబుల ఐదో రాజు అయిన.. ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో వారసత్వ సంపద పరిరక్షణ, మూసీ నది పునరుజ్జీవం, భవిష్యత్ నగర నిర్మాణం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

హైదరాబాద్, వాస్తవ తెలంగాణ



**వారసత్వ సంపదగా ఉస్మానియా భవనం..**

ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవల శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను కూడా ఆ సంస్థ పునరుద్ధరించిందని గుర్తుచేశారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. మూసీ నదిని నైట్ ఎకానమీకి అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.



**గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం**

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు తప్పక హాజరు కావాలని ప్రిన్స్ ఆగా ఖాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌కు 100కు పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని, దీన్ని నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీకి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 20 నిమిషాల్లో చేరుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. సింగపూర్‌కు చెందిన ఓ సంస్థ ఫ్యూచర్ సిటీ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తోందన్నారు. నగరంలో 15 వేల ఎకరాల్లో గ్రీన్‌జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయనీ తెలిపారు. సమావేశంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి






**చేగుంట వాస్తవ తెలంగాణ 15.09.2026** వినాయక చవితి పండుగ సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ శ్రీ లింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ నర్సింలు. కర్నె బాబు, కొండి స్వామి, కర్నె నాగరాజు, కర్నె బంగార్రాజు, కర్నే రాములు. సిరిగోజి రమేష్. సిరిగోజి రవి.సిరిగోజి రామ్ చరణ్ తేజ్, కొండ ప్రసాద్. కర్నే రమేష్. సిరిగోజి జస్వంత్. సిరిగోజి అజయ్. సిరిగోజి కేశవ. చందు, సూర్య చరణ్ తేజ్, స్వామి, ప్రణయ్, విష్ణు చరణ్ తేజ్, రాజు.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో వైభవంగా గణపతి పూజ..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా గణపతి పూజ కార్యక్రమాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అంతకు ముందుకు శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో చంద్రమౌళీశ్వర స్వామికి, శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పురోహితులు కృష్ణశాస్త్రి, వెంకటేశం పంతులు పద్మశాలి సంఘం అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,భక్తుల ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పురోహితులు వినాయక విజయం విశిష్టతను భక్తులకు తెలియజేసారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ మహరాజ్ కు సంస్కృత పండిత్ పురస్కారం



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్.** ఆధ్యాత్మిక రంగాన్ని భక్తి మార్గాన్ని భక్తుల్లో పెంపొందించే విధంగా వార్కరీ సంప్రదాయంతో వివిధ రాష్ట్రాల్లో తన ప్రవచ నాల ద్వారా ప్రజలను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపిస్తున్న దెగ్లూర్ గుండా మహరాజ్ పీఠాధి పతి హరిభక్త పారాయణ్ చంద్రశేఖర్ మహరాజ్ కు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాచీన సంస్కృత పండిత్ పురస్కారాన్ని ప్రకటించింది. వేదాంతం, ఉపనిషత్, భగవత్ ద్గీత, సంత్ జ్ఞానేశ్వర్, సంత్ తుకారం మహరాజ్ భోధనలను తన ప్రవచనాల ద్వారా వివిధ రాష్ట్రాల్లో వ్యాపితం చేస్తున్నందున ఈ పురస్కారాన్ని ప్రకటించింది. దీంతో చంద్రశేఖర్ మహరాజ్ శిష్యుల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. నారాయణఖేడ్ నియోజకవర్గ, కంగ్టి మండల చంద్రశేఖర్ మహరాజ్ భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సుల కోసం పోటెత్తిన భక్తజనం ఘనంగా వినాయక చవితి వేడుకలు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** పద్మావతి హోమ్స్, గోకుల్ నగర్‌లో పంచ రెడ్డి ఫ్యామిలీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామివారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రాంతంలోని కుటుంబ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయాలి

ఎఫ్ఎల్ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలి.
సార్ హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి..
జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.
విద్యా ప్రమాణాలు.. ఓటరు జాబితా ప్రక్రియపై కలెక్టర్ దృష్టి.






**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసి, ఎఫ్ఎల్ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 (సార్ )లో హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.మంగళవారం రామాయంపేట మండలం అక్కన్నపేట పరిధిలోని ప్రీ ప్రైమరీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై ఆరా తీశారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం ఝాన్సీంగ్ లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సార్ ప్రక్రియను మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజనితో కలిసి పరిశీలించారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను తనిఖీ చేశారు. ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలపై సంబంధిత ఓటర్ల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైతే 2002 ఓటర్ల జాబితాతో వివరాలను సరిపోల్చుకోవాలన్నారు.నోటీసులు జారీ చేసిన ప్రతి వ్యక్తి హియరింగ్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అత్యంత జాగ్రత్తగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా సార్ ప్రక్రియను పూర్తి చేసేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో రామ్ మందిర్ వినాయక మండపం వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఐబీ యూత్ కాంగ్రెస్ గణేష్ మండపం, భరత్ సాయి రెడ్డి యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులువేడుకల్లో పాల్గొన్న జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు కాబోయే వధూ వరులు భరత్ సాయి రెడ్డి-పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి ఇతర కుటుంబ సభ్యులువినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయిటీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారువేడుకల్లో భాగంగా తొలుత రామ్ నగర్‌లోని రామ్ మందిర్ వద్ద కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి వీధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిష్ఠించారు అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు. రామ్ మందిర్ యువసేన సభ్యుడు దత్తు ఆధ్వర్యంలో రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారుసంగారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తూర్పు భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## నిత్యం ప్రజా సేవలో, ఇప్పుడు గణనాథుడి సేవలో మాద్రి పృథ్వీరాజ్
## గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నేతాజీ నగర్‌లో
## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు హనుమాన్ వ్యాయామశాల, అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జేపీ కాలనీ, రామ్ మందిర్ రోడ్డు, చైతన్య నగర్, అంబేద్కర్ యూత్, చాకలిబస్తీ, వర్తక సంఘం, గొల్ల బస్తి, శివాలయం, ప్రభు మందిర్, బండలగూడ ఒరిస్సా టీం, ఏకే ఈవెంట్స్, గోనెమ్మ బస్తి, ముదిరాజ్ బస్తి, మంజీరా క్యాంపస్, నర్ర బస్తి, కమ్మరి బస్తీ గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పృథ్వీరాజ్, ప్రజలందరూసుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. పలు మండపాల నిర్వాహకులు పృథ్వీరాజ్ గారిని ఘనంగా సత్కరించారు. అనంతరం నేతాజీ నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ పాల్గొని, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారువినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా ఉండాలని పృథ్వీరాజ్ గారిని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతోఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# విఘ్నాలను తొలగించి విజయాలను చేకూర్చాలి

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు ఉషాకిరణ్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం నందు సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు మమత దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు మాధవి, మనోజ్ లతో కలిసి వినాయకుని పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురోహితులు జంగం మహేష్ స్వామి నేతృత్వంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రులు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. వినాయకుడు ప్రజలందరికి విఘ్నాలు తొలగించి, విజయాలు ప్రసాదించాలని శ్రీ గణనాథుడిని ప్రార్థించినట్లు పులిమామిడి రాజు తెలిపారు. అదేవిధంగా ఉషాకిరణ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపం చాలా బాగుందని అన్నారు. కైలాస పర్వత శిఖరాను ఉట్టిపడేలా పరమ శివుడు, బసవేశ్వరుడు, పాల సముద్రాన్ని దేవతలందరూ కలిసి చిలికే పర్వత సన్నివేశాలకు సంబందించిన, భక్తి పారవశ్యం ఉట్టిపడేలా డెకరేషన్ ఏర్పాటు చేసినందుకు ఉషా కిరణ్ యూత్ సభ్యులను పులిమామిడి రాజు అభినదించారు. ఈ గణపతిని సదాశివపేట ప్రజలు తిలకించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ యూత్ అధ్యక్షులు బామిని రవి, చీలం సురేష్, అనిల్, వేణు, వడ్ల సతీష్, వెంకట్, చాపల హన్మంతు, పద్మ మాణిక్యం, పండల జగన్నాథం, బల్లెం సతీష్, బగిలి విష్ణు, నర్సింలు, పి.ఎం.ఆర్. యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, అంజి గౌడ్, అఖిల్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్‌లో ఆధ్యాత్మిక సందడి..

**మూడు హిందూ కుటుంబాల 'ఘర్ వాపసీ'**
**వినాయక చవితి పర్వదినాన శాస్త్రోక్తంగా హిందూ ధర్మంలోకి పునఃప్రవేశం**
**సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి, అర్చకులు సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**మెదక్ తూప్రాన్, సెప్టెంబర్ 14, వాస్తవ తెలంగాణ ప్రతినిధి:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి పర్వదినం.. భక్తి, ఆధ్యాత్మికత తో గ్రామం మార్మోగుతున్న వేళ.. ఇస్లాంపూర్ గ్రామంలో ఓ ఆధ్యాత్మిక ఘట్టం చోటుచేసుకుంది. గతంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన మూడు హిందూ కుటుంబాలు తమ స్వచ్ఛంద నిర్ణయంతో, ఎలాంటి ప్రలోభాలు లేదా ఒత్తిళ్లు లేకుండా తిరిగి హిందూ ధర్మాన్ని స్వీకరించాయి. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన ఆకుల మురళి, చెట్లపల్లి లక్ష్మణ్, వడ్డేపల్లి నర్సింలు కుటుంబాలకు చెందిన దాదాపు 12 మంది గతంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అయితే కాలక్రమంలో తమ పూర్వీకుల ఆచారాలు, సంప్రదాయాలు, పండుగలు, దేవతారాధనకు దూరమయ్యామని భావించిన వారు.. తమ స్వచ్ఛంద నిర్ణయంతో తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని సంకల్పించారు.

**వినాయకుడి సాక్షిగా.. పునఃప్రవేశం**

వినాయక చవితి పర్వదినాన్ని పవిత్ర ముహూర్తంగా నిర్ణయించుకుని గ్రామ పెద్దలు, సర్పంచ్, అర్చకుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అర్చకులు సలాక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో హిందూ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛారణలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు కాషాయ కండువాలు కప్పి, పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా హిందూ ధర్మంలోకి పునః ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. 'జేజపట్నం' నుంచి 'హిందూపూర్' దిశగా.. ఈ సందర్భంగా సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి గతంలో 'జేజపట్నం' అనే పేరు ఉండేదని తెలిపారు. కాలక్రమంలో నిజాం పాలన సమయంలో 'ఇస్లాంపూర్' పేరు వాడుకలోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామ చరిత్ర, ఆధ్యాత్మిక వారసత్వాన్ని దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగబద్ధమైన విధానంలో గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో చర్చించి తమ గ్రామానికి లి'హిందూపూర్'లిగా పేరు మార్చే దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. రామ లింగేశ్వరుడి క్షేత్రంతో ప్రత్యేక గుర్తింపు ఇస్లాంపూర్ గ్రామానికి సమీపంలోని రామప్పగుట్టపై స్వయంభువుగా వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం తమ గ్రామానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపును తీసుకువస్తోందని సంతోష్ రెడ్డి తెలిపారు. ప్రతి సంక్రాంతి సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే జాతరతో ఈ ప్రాంతం భక్తులను ఆకర్షిస్తుందని చెప్పారు. గ్రామంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. "మన పూర్వీకుల ఆచారాలు, సంస్కృతి, దేవాలయాల పరిరక్షణతో గ్రామ ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచుతాం. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ రాజ్యాంగబద్ధంగా గ్రామానికి 'హిందూపూర్' అనే పేరును తీసుకురావడానికి కృషి చేస్తాం" అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, అర్చకులు సలాక ఆత్రేయ శర్మ, గ్రామ పెద్దలు సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఆకుల శ్రీరాములు, మాజీ సర్పంచ్ జంగం రమేష్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ--సర్వే అభ్యంతరాలపై సమగ్ర విచారణ

## రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి అదనపు కలెక్టర్ నగేష్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** భూ భారతి రీ--సర్వే ప్రక్రియలో రైతులు దాఖలు చేసిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ మండలం పాశాపూర్ గ్రామంలో భూ భారతి రీ--సర్వేకు సంబంధించి రైతులు దాఖలు చేసిన 32 అభ్యంతర పిటిషన్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నర్సాపూర్ మండలం రెహమతుల్లా గ్రామానికి సంబంధించిన ఒక అభ్యంతర పిటిషన్‌పై కూడా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతుల సమక్షంలో అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డులు, భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు.భూ భారతి రీ--సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి నిర్ణీత ప్రక్రియ మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, మెదక్, నర్సాపూర్ తహసీల్దార్ లు లక్ష్మణ్‌బాబు,శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**హైరిస్క్ కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.**
**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి.**
**చేగుంట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమాసింగ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** నెలలు నిండుతున్న గర్భిణులపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశించారు. హైరిస్క్ గర్భిణుల కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రితో ట్యాగింగ్ చేయాలని సూచించారు.మంగళవారం చేగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు వైద్యం ఏ విధంగా అందుతోందో అడిగి తెలుసుకున్నారు. వివిధ గదులు, మెడికల్ స్టోర్, వైద్యుల హాజరు పట్టికలను పరిశీలించారు.పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు, గదులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ ఎనిమిదో వార్డ్ వాయుసేన యూత్ అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుడికి తొలి రోజు పూజలు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలిచిన భక్తులు





**సదాశిపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ ఎనిమిదో వార్డ్ వినాయక చవితి ప ర్వదినాన్ని ప్రస్కరించుకొని తొలి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. గణనాథుడికి తొలి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలుమంగళవాయిద్యాల నడుమ గణనాథుడికివిశేష అలంకరణ, గణపతి పూజ, అర్చన, హారతి కార్యక్రమాలనునిర్వహించారు. పూలు, పండ్లు పత్రాలతో అందంగా అలంకరించిన విఘ్నేశ్వరుడి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గణపతి బప్పా మోరియా నినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగింది. భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాల్లో సుఖశాంతులు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారుతొలి రోజు నుంచే వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువత కాలనీవాసులు ఉత్సవాల్లో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చాయ్ చెస్క పేరు పెద్దగా టాయిలెట్ బోర్డు చిన్నగా

**టాయిలెట్స్ కనిపించక తీవ్ర ఇబ్బంది పడుతున్న జనం (ఇది చాయ్ చస్కా హోటల్ తీరు),,**




**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 15** చౌటకూర్ మండల్ సుల్తాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తాడు దాన్ పల్లి చౌరస్తా లో ఉన్నటువంటి చాయ్ చస్కా ఈ హోటల్ కు నిత్యం వెయ్యి రెండు వేల మంది కస్టమర్లూ చిన్నపిల్లలు వృద్ధులు మహిళలతో పాటు భారీ సంఖ్యలో కస్టమర్లు వస్తుంటారు సదరు హోటల్ యజమాని తన హోటల్ పేరును భారీ అక్షరాలతో దూరం నుంచి కనిపించేలా డిజైన్ చేయించారు కానీ అత్యవసరంగా వెళ్లాల్సిన టాయిలెట్స్ బోర్డును మాత్రం కంటికి కూడా కనిపించనంత చిన్నగా వాష్ రూమ్ అనే ఒక బ్యానర్ తో మూలన తగిలించారు దీనిపై కస్టమర్లు మరియు వాహనదారులు హోటల్ యాజమాన్యం పై మండిపడుతున్నారు చెస్కో జ్యూస్ చెస్కా పాన్ షాప్ అని పేరు చూసి దూరం నుంచి వచ్చేయొచ్చు కానీ లో పలికి వచ్చాక టాయిలెట్ ఎక్కడుందో అత్యవసరంలో ఉన్నవాడు ఆ బోర్డు వెతుక్కునే లోపే పరిస్థితి చేయి దాటిపోయేలా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హోటల్కు వచ్చే కస్టమర్లు మరికొందరు టాయిలెట్ కనబడక ఉన్న రెండు టాయిలెట్లు కూడా రద్దీగా ఉండడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు మరి కొందరు రోడ్డు పక్కనే బహిరంగంగా మూత్ర విసర్జన చేస్తుండడంతో బాటసారులకు ప్రయాణికులకు దుర్వాసన వలన తీవ ఇబ్బంది పడుతున్నామని తెలిపారు ఇట్టి విషయంపై కొందరు యువత సుల్తాన్పూర్ పంచాయతీ కార్యదర్శి కి చరవాణి ద్వారా చాలాసార్లు తెలియజేయగా స్పందించలేదని హోటల్ యాజమాన్యం పై స్వచ్ భారత్ మరియు స్థానిక చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాలను అపరిశుభ్రం కాకుండా కస్టమర్ల సంఖ్యకు తగ్గట్టు కస్టమర్ల రద్దీకి అనుగుణంగా తగినన్ని పురుషుల స్త్రీల స్థానిక భాష తెలుగు హిందీ ఇంగ్లీష్ బోర్డులు ఏర్పాటుచేసి వాష్ రూమ్ లను అందుబాటులో తెచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కస్టమర్లు వాహనదారులు కోరుతున్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ్ పథకం లో తెలుగు రాష్ట్రాలకు భారీ కేటాయింపు..

## పేద, మధ్య తరగతి అభ్యున్నతే మోదీ ధ్యేయం.. నాగరాజు యాదవ్..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొండా బోయిన నాగరాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.మోదీ సర్కార్ అంటేనే పేద మధ్య తరగతి అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తుంది. అవాస్ యోజన పథకం కింద తెలుగు రాష్ట్రాల కు భారీగా నిధులను మోదీ సర్కారు విడుదల చేసింది.కేంద్ర ప్రభుత్వం మన రెండు రాష్ట్రాలకు 5 లక్షల ఇళ్లు ఏపి కి 3 లక్షలు, తెలంగాణ రాష్ట్ర నికి కి 2 లక్షలు మంజూరు చేసింది.

**ఇందులో ప్రతి ఇంటికి లభించే సాయం:**

రూ.1.20 లక్షలు ం రూ.1.80 లక్షలు (2 విడతలు) = మొత్తం రూ.3.00 లక్షలు మరియు

సౌచలయ (టాయిలెట్) నిర్మాణం కోసం అదనంగా రూ.12,000 రూపాయలు మంజూరు చేస్తుంది అని నాగారం డివిజన్ బీజేపీ అద్యక్షులు కొండబోయినా నాగరాజు యాదవ్ తెలిపారు.

**ప్రత్యేకతలు:**

- అవాస్ం యాప్ ద్వారా పారదర్శకంగా, ఈ కె వైసీతో లబ్ధిదారుల ఎంపిక
- 2-3 ఏళ్లలో ఇళ్ల నిర్మాణం పూర్తి లక్ష్యంగా నిబంధనలు రూపొందిస్తున్నారు.

గ్యారెంటీ భారతీయ జనతా పార్టీ - అభివృద్ధి్న విశ్వాసం్న సంకల్పం గా
పేదల సొంతింటి కలను మోదీ ప్రభుత్వం సాకారం చేస్తుంది అని స్పష్టం చేశారు.
రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వం పేదల పక్షంగా పనిస్తూ ప్రభుత్వం ఏర్పడే విధంగా పార్టీమనుగడ ముందుకు సాగుతోందని నాగరాజు యాదవ్ తెలిపారు.
కౌకుంట్ల చంద్రా రెడ్డి నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్

# అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుడికి పూజలు

## భక్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలిచిన భక్తులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రస్కరించుకొని తొలి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. గణనాథుడికి తొలి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళవాయిద్యాల నడుమ గణనాథుడికి విశేష అలంకరణ, గణపతి పూజ అర్చన, హారతి కార్యక్రమాలను నిర్వహించారుపూలు, పండ్లు పత్రాలతో అందంగా అలంకరించిన విఘ్నేశ్వరుడి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు గణపతి బప్పా మోరియానినాదాలతో పరిసర ప్రాంతం మార్మోగిందిభక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాల్లో సుఖశాంతులుఆయురారోగ్యాలు ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారుతొలి రోజు నుంచే వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొందిచిన్నారులు మహిళలు, యువత ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ లి చేయండి :తహసీల్దార్ ను కోరిన శివంపేట యువకులు



చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 15 చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులో అక్రమంగా రాత్రి వేళలో మట్టిని తరలిస్తూ పట్టుబడిన టిప్పర్, ఎక్సకవేటర్పై కేసు నమోదు చేసి సీజ్ చేయాలని గ్రామానికి చెందిన యువకులు పిర్యాదు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరత్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు అలీం అధ్వర్యంలో పలువురు యువకులు, రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లారు. రాత్రి వేళల్లో అనుమతుల్లేకుండా మట్టి, మొరం తరలిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారంటూ ఇన్చార్జి తహసీల్దార్ అనుదీప్కు పిర్యాదు చేశారు. ఈ నెల 11వ తేదీ రాత్రి పట్టుబడిన టిప్పర్, ఎక్సవేటర్ పాటు వాహన యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అనుకుని పెద్ద ఎత్తున గుంతలు తవ్వి మట్టి తరలించడంతో ప్రమాదకరంగా మారాయన్నారు. ఆ గుంతలు నీటితో నిండిపోయాయని, విద్యార్థులెవరైనా ఆ నీటి గుంతల్లో పడి మరణించే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, పట్టుబడిన వాహనాలను ఇప్పటికే పుల్కల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎలాంటి కేసు నమోదు చేయకుండా రెవెన్యూ అధికారులు వాహనాల తాళాలు పోలీస్ స్టేషన్లో అప్పగిం చి వచ్చారని పేర్కొన్నారు. అక్రమ మట్టి. మొరం వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. రాత్రి వేళ్ల మట్టి వ్యాపారం చేస్తున్న విషయాన్ని పుల్కల్ పోలీసులకు పిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాము పట్టుకున్న వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించాలని పోలీసులను కోరినప్పటికీ స్పందించలేదని విచారం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను వదలవద్దని, వాహనాల ధృవపత్రాలను పరిశీలించి, కోర్టులో డిపాజిట్ చేయాలని పట్టుబట్టారు. కేసు నమోదు చేయని వక్రంలో ఆందోళన చేస్తామని, ఈ విషయమై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తి దశరత్, ఎంపీపీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు అలీం తెలిపారు. ఈ విషయమై ఇన్చార్జి తహసీల్దార్ అనుదీప్ స్పందిస్తూ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా ఎవరైనా మట్టి, మొరం తరలిస్తే పిర్యాదు చేయాలని సూచించారు. మట్టి, మొరం వ్యాపారం చేసిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలలు తీసుకుంటామని ఇన్చార్జి తహసీల్దార్ అనుదీప్ హెచ్చరించారు.

# శంకర్‌పల్లి డిప్యూటీ ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు స్వీకరించిన కార్తీక్‌కు ఘన సన్మానం చేసిన బండమేది వెంకటేష్



**శంకర్ వల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మండల డిప్యూటీ ఎమ్మార్వో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్తీక్ ను బీసీ సంక్షేమ సంఘం చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు బండమీది వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండమీది వెంకటేష్ డిప్యూటీ ఎమ్మార్వో కార్తీక్‌కు భగవద్గీతను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, పారదర్శకంగా సేవలందించాలని ఆకాంక్షించారు. శంకర్‌పల్లి మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. డిప్యూటీ ఎమ్మార్వో కార్తీక్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరు నిందితులకు జరిమానా మరియు 2 వారాల జైలు శిక్ష




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, రోడ్డు భద్రత మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యల్లో భాగంగా 31.07.2026 మరియు 12.09.2026 తేదీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడినవి, జి. మల్లేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్, పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా 12.09.2026న ఎన్ ఎఫ్ సి వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో నీరజ్ శర్మ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ 244 ఎంజీ/100 ఎంఎల్ బిఏసి తో పట్టుబడ్డాడు.అదేవిధంగా, 31.07.2026న హెచ్ బి కాలనీలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో బుచ్చయ్య అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ 347 ఎం జి/100 ఎం ఎల్ బి ఏ సి తో పట్టుబడ్డాడు.పై రెండు కేసులను కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు చట్టపరంగా నమోదు చేసి, సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరిచారు.మంగళవారం అనగా 15.09.2026న హనుర్బుల్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ . దీ బి . సర్వలక్ష్మిలి పై ఇద్దరు నిందితులకు ఒక్కొక్కరికి రూ.2,000/- జరిమానాతో పాటు 2 వారాల జైలు శిక్ష విధించింది.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగే అవకాశం ఉందని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. “మద్యం సేవించి వాహనం నడపవద్దు -- మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడండి.” కుషాయిగూడ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్ రావ్..

# కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి.. 7 మంది అరెస్ట్




**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. వరదరాజపూర్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ సహా ఏడుగురిని విజయవాడలోని ఓ లాడ్జిలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ట్రాకింగ్ ద్వారా వారి ఆచూకీ కనిపెట్టినట్లు తెలుస్తోంది. నిందితులను గజ్వేల్‌కు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం సిద్దిపేట జైలుకు తరలించారు. అరెస్టయిన వారు: ప్రవీణ్, భాను, మల్లేశం, ఐలయ్య, ఆర్కల రాజు, అమరేందర్, కొడారి రాజు.

# తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోళ్ల ఆంజనేయులు గారి కుమార్తెఅల్లుడు శ్రావణిసందీప్‌ల కుమారుడి తొట్టెల కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొన్నారుఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, ఆ చిన్నారి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిచిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చి రెడ్డి ప్రేమానందంతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# అడవి సిరికి.. ఆన్‌లైన్ దారి!

**ఆదివాసి ఉత్పత్తులకు డిజిటల్ రెక్కలు**
**పర్యాటక రంగంతో అనుసంధానం**
**ఆన్లైన్లోనే ఇక ఇంటికి గిరి ఉత్పత్తులు**
**అడవి ఉత్పత్తులకు భద్రగిరి బ్రాండ్**






**భద్రాచలం సెప్టెంబర్ 15 వాస్తవ తెలంగాణ**అడవిలో పండింది..గిరిజనుల చేతుల్లో తయారైంది.. ఇక దేశవ్యాప్తంగా వినియోగదారుల ఇళ్లకు చేరనుంది! గిరిజనుల శ్రమకు సరైన గిట్టుబాటు కల్పించడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించే లక్ష్యంతో భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ కొత్త అడుగులు వేస్తోంది. పర్యాటక రంగంతో అనుసంధానిస్తూ ఆర్గానిక్, అటవీ, సంప్రదాయ గిరిజన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది

**అడవి ఉత్పత్తులకు ‘భద్రగిరి బ్రాండ్’...**

రూ.15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌ను ఈ ఏడాది మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా గవర్నర్ ప్రారంభించిన విషయం విధితమే. భద్రాచలం వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా గిరిజన ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చారు.

మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, బర్ఫీలు, టీ పొడి, కరక్కాయలు, కరక్కాయ పొడి, తేనె, సబ్బులు, షాంపూలు, కుంకుడు కాయలు, అటవీ ఫలాలు, సేంద్రియ తృణధాన్యాలు, పప్పులు, బియ్యం తదితర ఉత్పత్తులు మార్ట్‌లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లకు డిమాండ్ పెరుగుతోంది.ఏజెన్సీ గ్రామాల నుంచి గిరిజన మహిళలు, రైతులు నేరుగా తమ ఉత్పత్తులను మార్ట్‌కు సరఫరా చేస్తున్నారు.మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి ఉత్పత్తిదారులకే మెరుగైన ధర దక్కేలా ఈ విధానం సాగుతోంది

**గిరిజన కుటుంబాలకు లబ్ధి..**

భద్రగిరి మార్ట్ ద్వారా సుమారు 100 గిరిజన కుటుంబాలకు లబ్ధి, మరో 10 కుటుంబాలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆర్గానిక్, అటవీ, సంప్రదాయ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కనిపించే వారపు గిరిజన సంతల వాతావరణాన్ని మార్ట్‌లో పునఃసృష్టించి.. గిరిజన ఉత్పత్తులను పర్యాటకులకు పరిచయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు

**పర్యాటక రంగంతో అనుసంధానం...**

భద్రగిరి మార్ట్‌ను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం జరిగింది. ఈ క్రమంలో ఇక ఇక్కడి నుంచి ఆన్లైన్ సేవలు కూడా వినియోగదారులకు అందనున్నాయి. గిరి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించే ఆలోచన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ చేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు గావించారు. దీంతో ఇక గిరి ఉత్పత్తులు ఎంచక్కా ఇంటికే చేరనున్నాయి. ఐటిడిఏ పి.ఓ చర్యను పలువురు అభినందిస్తున్నారు.

**టూరిస్టుల మనోభావాలు**

1)శ్రీమతి విజయలక్ష్మి హైదరాబాద్

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవుని దర్శనార్థం వచ్చిన మేము భద్రగిరి మార్ట్ లో గిరిజనుల ఆర్గానిక్ మరియు అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయని తెలుసుకొని కొనుగోలు చేయడం జరిగిందని మార్ట్ లో దొరికే వస్తువులు చాలా బాగున్నాయి అని అన్నారు. ఆన్లైన్ సౌకర్యం కూడా కల్పించినందున మేము ఇంత దూరం రావలసిన పనిలేదని నేరుగా ఆర్గానిక్ అటవీ ఉత్పత్తులు సరాసరి మా ఇంటికే వస్తున్నాయని అన్నారు.

2) శ్రీమతి వసుంధర, సత్తుపల్లి

విహారయాత్ర కానీ రావడం జరిగిందని దేవుని దర్శనం చేసుకొని నేరుగా భద్రగిరి మార్ట్ సందర్శించి మాకు కావలసిన ఆర్గానిక్ వస్తువులు కొనుగోలు చేశామని మార్ట్ లో లభించే అన్ని వస్తువులు చాలా మన్నికగా నాణ్యతగా ఉన్నాయని దూర ప్రాంతం నుండి వచ్చే టూరిస్టులకు ఆన్లైన్ ద్వారా సరఫరా చేయడంతో ఆర్గానిక్ వస్తువులు నేరుగా మా ఇండ్లకు వస్తున్నాయని అన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి: కలెక్టర్ అంకిత్

**భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి**
**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి**
**యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
**విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు**

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 15 వాస్తవ తెలంగాణ** దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు.సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో



గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వానలో తడిసిన వెంటనే జుట్టు జిడ్డుగా మారుతోందా?

# కారణాలు ఇవే.. ఈ చిట్కాలు పాటించండి!

వానలో తడిసిన వెంటనే జుట్టు జిడ్డుగా మారుతోందా? కారణాలు ఇవే.. ఈ చిట్కాలు పాటించండి! ఝుఖతీ ఝుతీవ c వానలో తడిసి ఇంటికి తిరిగి వచ్చేసరికి స్కాల్ప్ జిడ్డుగా, బంకగా మారిపోతుంది. మహా చికాకు పెట్టేస్తుంది. ఇలా జరగడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వాటిని తెలుసుకొని, పరిష్కార మార్గాలు అన్వేషిస్తే.. వానాకాలంలో జుట్టును సంరక్షించుకోవడం చాలాకష్టంగా ఉంటుంది. ఉదయాన్నే తలస్నానం చేసి, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఓ చిన్నపాటి వర్షం అంతా చెడగొట్టేస్తుంది. వానలో తడిసి ఇంటికి తిరిగి వచ్చేసరికి స్కాల్ప్ జిడ్డుగా, బంకగా మారిపోతుంది. మహా చికాకు పెట్టేస్తుంది. ఇలా జరగడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వాటిని తెలుసుకొని, పరిష్కార మార్గాలు అన్వేషిస్తే..వర్షంలో తడిసినప్పుడు జుట్టు మొత్తం కిందికి అణిగిపోతుంది. దాంతో వెంట్రుకలు తమ ఒత్తయిన రూపు కోల్పోయి.. మాడుపై ఉండే సహజసిద్ధమైన నూనెలు బయటికి కనిపిస్తాయి. అందువల్లే.. జుట్టు జిడ్డుగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక వర్షాకాలంలో తేమ చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే, భారీ వర్షం పడిన తర్వాత కూడా విపరీతంగా చెమట పడుతుంది. ఈ చెమట.. మాడుపై ఉండే సహజ నూనెలతో కలిసి జుట్టును బరువుగా, జిడ్డుగా మార్చేస్తుంది. వర్షపు నీటిలో ఎన్నో రకాల కాలుష్య కారకాలు కలుస్తాయి. ఇవి జుట్టుకు అంటుకోవడం వల్ల జుట్టు మురికిగా తయారవుతుంది.అంతేకాకుండా.. కొన్నిరకాల హెయిర్ కేర్ ఉత్పత్తులు పొడి జుట్టుపై మాత్రమే వాడాల్సి ఉంటుంది. వర్షం నీటిలో తడిసినప్పుడు.. ఆయా ప్రొడక్ట్స్ మళ్లీ యాక్టివేట్ అవుతాయి. దాంతో మాడు మామూలు కన్నా ఎక్కువ బంకగా మారిపోతుంది. మొత్తానికి తలస్నానం చేసి, జుట్టు సంరక్షణ కోసం రకరకాల ఉత్పత్తులు వాడినా.. ఓ చిన్న వర్షంతో నెత్తి మొత్తం జిడ్డుగా తయారవుతుంది. ఈ సమస్యను నివారించడానికి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.వర్షాకాలంలో జెల్స్, వ్యాక్స్, డ్రై షాంపూలు, లీవ్-ఇన్ కండిషనర్ల వాడకాన్ని తగ్గించండి. ఇవి గాలిలోని తేమను పీల్చుకుని, జుట్టును మరింత బంకగా మారుస్తాయి.వర్షంలో తడిస్తే వెంటనే తలస్నానం చేయండి. దాంతో వర్షపు నీటిలోని కాలుష్య కారకాలు వదిలిపోయి, మాడు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా ఉంటుంది.వర్షాకాలంలో మాడుపై చెమట, జిడ్డు ఎక్కువగా చేరుతుంది. కాబట్టి వారానికి రెండుమూడు సార్లు మైల్డ్ లేదా క్లారిఫైయింగ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇది మాడును శుభ్రంగా, పొడిగా ఉంచుతుంది.జుట్టును లూజ్‌గా వదిలేస్తే.. అది గాలిలోని తేమను త్వరగా పీల్చుకుని ఉబ్బిపోతుంది. అందుకే, ఈ కాలంలో జుట్టును లూజ్ జడలా అల్లుకోవడం మంచిది.జిడ్డుగా ఉన్న జుట్టును దువ్వడం వల్ల దువ్వెనలకు కూడా బ్యాక్టీరియా, జిడ్డు అంటుకుంటుంది. కాబట్టి, మీ దువ్వెనలను వారానికి ఒకసారి వేడినీటితో శుభ్రం చేయండి. అలాగే, జుట్టు చిక్కులు తీయడానికి వెడల్పాటి పళ్లు ఉన్న దువ్వెనలను మాత్రమే వాడండి.అన్నిటికన్నా ముఖ్యంగా.. బయటికి వెళ్లేటప్పుడు గొడుగు లేదా నెత్తిని కప్పి ఉంచే హుడీని వేసుకోండి.



## గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌లను దూరం చేసే వెల్లుల్లి..

కొంత కాలంగా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ లాంటివి మానవళికి శాపంగా మారాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా యువకుల నుంచి వృద్ధుల వరకు అందరూ వీటి బారిన పడుతున్నారు. అయితే ఒక చిట్కాతో స్ట్రోక్ రాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.




ఇందుకోసం ఎలాంటి బ్రహ్మ పదార్థాలు అక్కర్లేదని, నిత్యం వంటింట్లో కనిపించే వెల్లుల్లితోనే గుండె ఆరోగ్యాన్ని మెరుగువరుచుకోవచ్చని సూచిస్తున్నారు.మెదడులో ఏదైనా భాగానికి రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ వస్తుంది. అలాగే మెదడులోని రక్తనాళం పగిలినప్పుడూ ఇది సంభవిస్తుంది. దీనివల్ల మెదడు కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందవు. ఫలితంగా ఆ కణాలు చనిపోతాయి. ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో ఈ స్ట్రోక్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకోసం వెల్లుల్లిలోని ఔషధ గుణాలు బాగా ఉపయోగపడతాయని వివరిస్తున్నారు.వెల్లుల్లిని నమిలినప్పుడు శరీరంలో అల్లిసిన్ అనే సల్ఫర్ ఆధారిత సమ్మేళనం విడుదలవుతుంది. ఇది రక్తనాళ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. బ్లడ్ వెసల్స్‌ను ఓపెన్ చేయడంలోనూ అల్లిసిన్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.రక్తపోటు: రక్తపోటు కారణంగా కలిగిన అధిక ఒత్తిడితో రక్తనాళాలు బలహీనపడతాయి. అయితే వెల్లుల్లి ఈ రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది.రక్తం గడ్డకట్టడం: రక్త కణాలు గడ్డకట్టడం వల్ల ఎక్కువగా స్ట్రోక్స్ సంభవిస్తున్నాయి. వెల్లుల్లిలోని ఔషధ గుణాలు నేచురల్ బ్లడ్ థిన్నర్‌లాగా పనిచేసి, రక్తం గడ్డకట్టుకోవడాన్ని అడ్డుకుంటాయని కొన్ని పరిశోధనలు తెలిపాయి.కొలెస్ట్రాల్: రక్తనాళంలో కొవ్వు, కొలెస్ట్రాల్ పేరుకుపోయి ధమని గోడలు ఇరుకుగా మారుతాయి. అప్పుడు రక్తప్రసరణకు ఆటంకం కలుగుతుంది. ఈ చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలోనూ వెల్లుల్లి ఉపయోగపడుతుంది ఇలా తినాలి..మొదట వెల్లుల్లిని ముక్కలుగా కట్ చేయాలి. వెంటనే వాటిని తినకుండా ఐదు నుంచి పది నిమిషాల వరకు ఆగాలి. ఆ తరువాత ముక్కలను ఒక్కొక్కటిగా తినాలి. పచ్చి వెల్లుల్లిని తినడమే అన్ని విధాల మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఘాటుగా ఉండదని వంటలోని వెల్లుల్లి ముక్కలను మాత్రమే కొందరు తింటున్నారు. కానీ అధిక వేడి వల్ల ఈ రకం వెల్లుల్లిలో అల్లిసిన్ తగ్గిపోవడానికి అవకాశాలున్నాయి. అందుకే పచ్చి వెల్లుల్లినే వినియోగించడం అన్ని రకాలా మంచిదని నిపుణుల అభిప్రాయం.

## ఆకలిగా ఉన్నప్పుడు కడుపులో పేగులు ఎందుకు అరుస్తాయో తెలుసా?

ఆకలిగా ఉన్నప్పుడు కడుపులో పేగులు అరవడం చాలామందికి సాధారణమే. ఏమీ తినకుండా ఉండటం వల్లే ఈ శబ్దాలు వస్తున్నాయని అనుకుంటారు. అయితే ఇందులో ఆకలి ఒక కారణం మాత్రమే. వాస్తవానికి జీర్ణవ్యవస్థలో జరిగే సహజ కదలికల వల్ల కూడా ఇలాంటి శబ్దాలు వస్తుంటాయి.మనం ఆహారం తీసుకోని సమయంలో కూడా కడుపు, పేగులు తమ పనిని ఆపవు. పేగులు సంకోచించడం, వాటిలోని గాలి, ద్రవాలు ముందుకు కదలడం వంటి ప్రక్రియల సమయంలో శబ్దాలు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో వీటిని బోర్బోరిగ్మి అంటారు. అయితే ఆకలిగా ఉన్నప్పుడు ఈ శబ్దాలు ఎందుకు ఎక్కువగా వినిపిస్తాయి? ఎప్పుడు వైద్యులని సంప్రదించాలి? తెలుసుకుందాం..




**ఆకలిగా ఉన్నప్పుడు పేగులు ఎందుకు అరుస్తాయి?**

జీర్ణవ్యవస్థ భోజనం చేసిన తర్వాత మాత్రమే పనిచేస్తుందని అనుకోవడం పొరపాటు. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు, భోజనాల మధ్యలోనూ కడుపు, పేగుల్లో కదలికలు కొనసాగుతూనే ఉంటాయి. కడుపు ఖాళీగా ఉన్న సమయంలో జీర్ణవ్యవస్థలో ఒక ప్రత్యేకమైన కదలికల విధానం కొనసాగుతుంది. దీనినే మైగ్రేటింగ్ మోటార్ కాంప్లెక్స్ (వీవీజ) అంటారు. ఇది కడుపు, పేగుల్లోని మిగిలిన పదార్థాలు, ద్రవాలు, వాయువులను ముందుకు కదిలించడంలో భాగంగా పనిచేస్తుంది. కడుపులో ఆహారం తక్కువగా ఉన్నప్పుడు ఈ కదలికల వల్ల ఏర్పడే శబ్దాలు మరింత స్పష్టంగా వినిపిస్తాయి. అందుకే ఎక్కువసేపు తినకుండా ఉన్నప్పుడు కడుపు నుంచి వచ్చే గడగడ శబ్దం బిగ్గరగా అనిపించవచ్చు.ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండికడుపులో శబ్దాలతో పాటు కొన్ని ఇతర లక్షణాలు కూడా కనిపిస్తే వైద్యులని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా:కడుపునొప్పి వికారంవాంతులుమలబద్ధకంవిరేచనాలుకారణం తెలియకుండా బరువు తగ్గడంజ్వరం హిమోగ్లోబిన్ తగ్గడం కడుపులో శబ్దాలు చాలాకాలం పాటు కొనసాగుతూ, పై లక్షణాల్లో ఏవైనా తోడైతే దాన్ని కేవలం ఆకలిగా భావించి వదిలేయకూడదు. కొన్ని సందర్భాల్లో ఇవి జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలకు సంకేతం కావచ్చు.

# ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో పెరుగుతున్న అండాశయ క్యాన్సర్ ముప్పు..

## ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..

మహిళల్లో కనిపించే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ ను కూడా అత్యంత తీవ్రమైనదిగా పరిగణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి కేసులు, మరణాలు గణనీయంగా ఉన్నాయి. గ్లోబోకాన్ 2020 గణాంకాల ప్రకారం సుమారు 3.14 లక్షల మంది మహిళలకు అండాశయ క్యాన్సర్ నిర్ధారణ కాగా, దాదాపు 2.07 లక్షల మంది ఈ వ్యాధితో మరణించారు. 2040 నాటికి అండాశయ క్యాన్సర్ కేసులు దాదాపు 40 శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా. వ్యాధి నిర్ధారణ అయిన మహిళల్లో సుమారు 50 శాతం మంది దీనితో మరణించే ప్రమాదం ఉందని అంచనాలు చెబుతున్నాయి. అండాశయ క్యాన్సర్‌ను తరచూ సైలెంట్ కిల్లర్ గా పేర్కొంటారు. దీనికి ప్రధాన కారణం ఈ వ్యాధి ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడం లేదా సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయడం. దాదాపు 80 శాతం మంది మహిళల్లో అండాశయ క్యాన్సర్ ముదిరిన దశలోనే గుర్తిస్తున్నట్లు సమాచారం. క్యాన్సర్ దశ పెరిగే కొద్దీ చికిత్స ఫలితాలు, జీవించే అవకాశాలు తగ్గుతాయి. అందుకే ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా కీలకం.

**69 శాతం మందికి అవగాహన లేదు..**

2018లో నిర్వహించిన ఎవ్రీ ఉమెన్ స్టడీలో సుమారు 69 శాతం మంది మహిళలకు అండాశయ క్యాన్సర్, దాని ప్రమాద కారకాలు, ప్రధాన లక్షణాల గురించి సరైన అవగాహన లేదని తేలింది. మహిళల్లో అవగాహన లోపంతోపాటు ఆరోగ్య నిపుణుల్లో ఈ వ్యాధిపై తగిన అవగాహన లేకపోవడం, వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరీక్షలను పూర్తి చేయడానికి ఆరోగ్య వ్యవస్థల్లో ఎక్కువ సమయం పట్టడం వంటి కారణాలు కూడా ఆలస్యంగా వ్యాధి గుర్తించడానికి దారితీస్తున్నాయి. దీంతో చాలా మంది మహిళలు వ్యాధి నిర్ధారణ కోసం ఎదురుచూస్తూనే ఆలస్యం అవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్పులు తీసుకురాకపోతే 2040 నాటికి 40 లక్షలకు పైగా మహిళలు అండాశయ క్యాన్సర్‌తో మరణించే అవకాశం ఉందని అంచనా. అందువల్ల ఈ వ్యాధిపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడంతోపాటు నివారణ, ముందస్తు గుర్తింపుపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గత పదేళ్లలో అండాశయ క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగాల్లో ఎన్నో పురోగతులు వచ్చినప్పటికీ, ఈ వ్యాధిని కచ్చితంగా ముందుగానే గుర్తించే నమ్మకమైన పరీక్ష ఇప్పటికీ అందుబాటులో లేదు. అందుకే మహిళలు తమకు ఉన్న ప్రమాద కారకాలు, ప్రధాన లక్షణాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. వీటి గురించి అవగాహన ఉంటే అనుమానాస్పద లక్షణాలను త్వరగా గుర్తించి, వీలైనంత త్వరగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు.

**ఏ వయస్సులో ఉన్నవారికి ఎక్కువగా..**

వయసు పెరగడం అండాశయ క్యాన్సర్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాల్లో ఒకటి. ముఖ్యంగా 50 నుంచి 79 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటోంది. కుటుంబంలో అండాశయ, రొమ్ము, గర్భాశయ లోపలి పొర, పెద్దపేగు క్యాన్సర్ల చరిత్ర ఉన్నా ప్రమాదం పెరుగుతుంది. అలాగే కుటుంబంలో లేదా వ్యక్తిగతంగా బీఆర్‌సీఏ జన్యు మార్పులు ఉండడం కూడా ముఖ్యమైన ప్రమాద కారకమే. పిల్లలు లేకపోవడం, హార్మోన్ చికిత్స తీసుకోవడం, ఎండోమెట్రియోసిస్ వంటి పరిస్థితులు కూడా అండాశయ క్యాన్సర్ ప్రమాదంతో సంబంధం కలిగి ఉంటాయి. అండాశయ క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని లక్షణాలను మహిళలు సాధారణ జీర్ణక్రియ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తగ్గకుండా కొనసాగుతున్న పొత్తికడుపు ఉబ్బరం, తినడంలో ఇబ్బంది, కొద్దిగా తిన్నా త్వరగా కడుపు నిండినట్లు అనిపించడం, పొత్తికడుపు లేదా కటి ప్రాంతంలో నొప్పి, మూత్రానికి సంబంధించిన మార్పులు వంటి లక్షణాలను గమనించాలి. అండాశయ క్యాన్సర్‌ను పూర్తిగా నివారించేందుకు హామీ ఇచ్చే మార్గం ప్రస్తుతం లేదు. అయితే కొన్ని జీవనశైలి మార్పులు, పునరుత్పత్తికి సంబంధించిన అంశాలు, వైద్యపరమైన జాగ్రత్తలు వ్యాధి ప్రమాదాన్ని కొంతవరకు తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే వ్యక్తిగతంగా తమకు ఉన్న ప్రమాద కారకాలను తెలుసుకోవడం ద్వారా అధిక ప్రమాదంలో ఉన్న మహిళలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**పిల్లలకు పాలు ఇచ్చిన మహిళల్లో తక్కువే..**

పిల్లలకు జన్మనిచ్చి, వారికి తల్లిపాలు ఇచ్చిన మహిళల్లో అండాశయ క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచించాయి. కొన్ని హార్మోన్, పునరుత్పత్తికి సంబంధించిన అంశాలు కూడా అండాశయ క్యాన్సర్ ప్రమాదంతో సంబంధం కలిగి ఉంటాయి. అందువల్ల మహిళలు తమ పునరుత్పత్తి, రుతుక్రమ చరిత్రను వైద్యులతో చర్చించడం ద్వారా తమకు ఉన్న మొత్తం ప్రమాదాన్ని అంచనా వేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం కూడా ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైన భాగం. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, కొవ్వు తక్కువగా ఉండే ప్రొటీన్ పదార్థాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును కొనసాగించవచ్చు. శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా చూసుకోవడంతోపాటు, అధికంగా ప్రాసెస్ ఆహార పదార్థాలు,



మాంసం తీసుకోవడాన్ని తగ్గించడం మంచిది. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం కూడా ఆరోగ్యకరమైన బరువును కొనసాగించేందుకు, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు సహాయపడుతుంది. కుటుంబంలో అండాశయ, రొమ్ము, గర్భాశయ లోపలి పొర లేదా పెద్దపేగు క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు తమ వైద్యులతో తప్పనిసరిగా చర్చించాలి. జన్యుపరమైన సలహాలు, జన్యు పరీక్షలు అవసరమా అనే విషయాన్ని వైద్యులు వ్యక్తిగత పరిస్థితులను బట్టి సూచిస్తారు. బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 వంటి కొన్ని వారసత్వ జన్యు మార్పులు అండాశయ, రొమ్ము క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతాయి.